# నడి చెడువాడు

— కవన శర్మ

## మనవి

ఈ కథ ఏ ఒక్కరిని ఏ ఒక్క సంస్థని ఉద్దేశించి వ్రాసినది కాదు. ఎన్నో సంస్థలను, వ్యక్తులను పరిశీలించి పాటర్న్ రికగ్నైజ్ చేసి వ్రాశాననుకొంటున్నాను. అందుచేత ఎవరైనా ఇది మా కథేనని స్వంతం చేసుకోబోతే అది కేవలం వారికి ఇతర్లను తక్కువ అంచనా వేసే అహంకార స్వభావం వుండటం వల్లనేనని, నేను నమ్ముతాను. ప్రజల అందరి సొత్తునూ తమ సొత్తుగా భావించి స్వంతం చేసుకోబోవటం ఐ.పి.సి. ఏదో, ఏదో సెక్షన్ కింద దండనార్హమని కూడా నమ్ముతున్నాను.

ఇది కేవలం కల్పిత కథ. ఇది చరిత్ర కాదు. ఇది ఏ డైరెక్టర్ యొక్క సంస్థలో అతని పరిపాలనను కాని, ఇతర సంస్థలలో అతని జోక్యాన్ని కాని యథాతథంగా చిత్రిస్తుందన్న నమ్మకం రచయితకే లేదు. ఎందుకంటే వారు చిద్విలాసులు. వారి లీలలు వారు తెలియజేసినంత వరకే మనకి తెలుస్తాయి.

కాని డైరెక్టర్లంతా ఆవిరి, నీరు, మంచు లాగా తేడాగా కనిపిస్తారేమోకాని, అందరి అభిరుచుల జాడా నొక్కలాగుండు. అందరి ధాతువు ఒక్కటే! ఇది గోపన్న ఉరఫ్ గోపాల్రావు సుదీర్ఘ పరిశోధనా ఫలితం.

— రచయిత


నడిపించెడు వాడు తెలివైనవాడు
నడి చెడువాడు తెలుగైనవాడు – ఒక ఆర్యోక్తి

లాబ్ నుంచి ఇంటికి వచ్చిన డాక్టర్ గోపాల్రావ్ కోటు విప్పబోతూ ఆలోచనలో పడి ఆగిపోయాడు. ఆలోచన తెగక విసుగెత్తి కోటు విప్పాడు. ఈసారి మణి ఆగలేదు. సినీ పతివ్రత లాగా భర్త కాళ్ల దగ్గర చతికిలపడి జోడు తాళ్లు విప్పింది. జోళ్లు కాళ్ల నుంచి తొలగించి పమిటతో తుడవబోతుండగా గోపాల్రావ్‌కి రోజూ జరగనిదేదో జరుగుతున్నట్టు అర్థమైపోయి, "ఇదేమిటి వాళ? సూర్యుడింకా తూర్పునే వున్నాడా? ఇంట్లో రంగనాయకమ్మ పుస్తకాలు కేజీల లెక్కన అమ్మేసావా? పతివ్రతల కథలు కేజీల లెక్కన కొనేశావా?" అని ఆశ్చర్యంగా అడిగాడు.

"గ్రహాలేం గతులు తప్పలేదు. నాకు మతి తప్పింది. ఇవాళ నాన్న మనల్ని సినిమాకి తీసుకు వెళ్తానన్నాడు. మీరేమో అది తప్పించుకోటానికో అన్నట్టూ, విశాఖపట్నం వెళ్లే మెయిల్ని ఔటర్లో నిలబెట్టే డ్రైవర్లానూ, బండి తాపీగా నడిపిస్తున్నారు. మీ ముద్దుల కూతురేమో గంట కిందే తయారై కూర్చుంది. అందుకని దానికి బట్టలు మార్చినట్టే మీకూ మార్చాలి కాబోలు. మారుద్దాం అనుకున్నాను. మొన్నమొన్నటి వరకు మీకు అత్తయ్య మార్చేది కదా! తప్పేముంది!" అంది మణి.

"నువ్వూ, నేనూ అమెరికాలో అయిదేళ్లున్నాం. అక్కడ గిన్నెలు కూడా నాచేత తోమించిన నువ్వు, మా అమ్మ నాకు చేసిన ఏ ముద్దూ ముచ్చట ఇంక గుర్తుండేలా చేశావ్ కనుక. ఇవాళ ఏదో ఆలోచిస్తూ ఆలస్యం చేశాను" అన్నాడు గోపాల్రావ్.

"గవర్నమెంట్ వారి అరెండ్ డి లాబ్స్‌లో పనిచేసే సైంటిస్టులు ఫాక్టరీ వర్కర్స్ లాగా పొద్దున్న తొమ్మిదికి సాయంత్రం అయిదింటికి మధ్య కాఫీ బ్రేకులు, లంచి బ్రేకులు, కబుర్ల బ్రేకులు మినహా ఇంచి కదా పనిచేసేది. అప్పుడు కూడా ఆలోచించకుండా మెకానికల్‌గా కదా పని



చేస్తారు! ఇవాళ ఆలోచనకంత అవసరమేమొచ్చిందట?'' అని సాగదీసింది మణి.


మణికి భర్త అంటే బోలెడు గౌరవం. మేనత్త కొడుకే మొగుడు అనుకొంటుంది కాని ... కూ ఓ మొగుడేనా! అనుకోదు. గోపాల్రావ్ సీరియస్‌గా పనిచేసే సైంటిస్టూ అని కూడా తెలుసు. కాని ఆ పిల్ల మనసుకారోజు కష్టం తోచింది. ఆ ఊళ్లో తెలుగు సినిమా ఎప్పుడో కాని రాదు. అందులో ఆ రోజు మెగాస్టార్ సినిమా ఆడ్తోంది. తండ్రి చేత ఎడ్వాన్స్ బుకింగ్ చేయించింది. అల్లాంటి రోజున కూడా భర్త ఆలోచనల్తో ఇంటికి వస్తే? మల్లెపూలు పెట్టుకొంది. తెల్లచీర కట్టుకొంది. భర్త గమనించకపోతే అవి ఎవరి కోసం? ఎవరి కోసం?

''ఇవాళ డాక్టర్ వెంగన్నారావు గారు మా లాబ్‌కి వచ్చారు. ఆయన్ని తీసుకొని, మా బాస్ డాక్టర్ గాలం నా దగ్గరకి వచ్చారు'' అన్నాడు గోపాల్రావ్ తన ఆలోచనలకి ఉపోద్ఘాతంగా.

''వచ్చి?'' అని మణి అడిగింది కూచిపూడి నాట్యంలో సత్యభామ చెలికత్తలాగా.

''వచ్చి సైన్సుకి అపచారం జరిగిపోతోందని మా లాబ్ వున్న వీధికి చివరనున్న లాబ్‌లో ఘోరాలు జరిగిపోతున్నాయని అవి ఆపడానికి నా సంతకం కావాలని అడిగారు'' అన్నాడు గోపాల్రావ్.

''మీరిండియాకి ప్రెసిడెంటెప్పుడయ్యారు? మీ సంతకాని కంత విలువెల్లా వచ్చింది?'' అని అడిగింది కినుక విడువక మణి.




మణికి కోపం వచ్చినప్పుడు ఆమె బుగ్గలు ఎర్రగా ధగధగలాడ్తాయి.

''జోకు లెయ్యకు! మా లాబ్‌లో సైంటిస్టులందరు ఆ లాబ్‌లో జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఆ లాబ్ గవర్నింగ్ కౌన్సిల్‌కి రాసిన ఉత్తరం మీద సంతకాలు పెట్టాలని వెంగన్నారావు గారు అన్నారు.''

''మీ లాబ్‌లో జరిగే అన్యాయాలకి ఆ లాబ్ వాళ్లు సంతకాలు పెడ్తారా?'' అని అడిగింది మణి. ఈసారి ఆమె మాటల్లో కోపం లేదు. కొద్ది కుతూహలం వుంది.


''అనుకుంటాను'' అన్నాడు గోపాల్రావ్ కొద్దిగా ఆలోచించాక బోలెడు అనుమానంగ.

''అంతకంటే మీ లాబ్ గురించి మీరు ఆ లాబ్ గురించి వాళ్లు ఉత్తరాలు రాసి సంతకాలు పెట్టవచ్చు కదా?'' అంది మణి.

''అమ్మో! మాకంత ధైర్యం కూడానా?'' అన్నాడు గోపాల్రావ్.

''ఇంతకు ఏ అన్యాయం ఎవరికి జరిగింది?'' అని అడిగింది మణి.

''డాక్టర్ జగదీశ అని ఆక్స్‌ఫర్డ్ రిటర్న్‌డ్



# సర్దుకుపో!

జీతాన్ని
జీవితాన్ని
తాగుడికి అంకితం చేసి
భార్యాబిడ్డల్ని
ప్రాణమున్న శవాల్ని చేసి
రోడ్లవే తన కేరాఫ్ అడ్రస్‌గా
మార్చుకొన్నాడమ్మా మీ అల్లుడుగారు
అక్కడ వుండలేనమ్మా నేను ఇంకొక్క క్షణం గూడ
ఇక్కడకు వచ్చేస్తానంటే
సర్దుకుపోవాలమ్మా! సర్దుకుపోవాలి!
ఇదీ అమ్మ సమాధానం
ధర్మార్థ కామమోక్షాల్లో
నాతిచరామి అని ప్రమాణం చేసినవాడే
పెళ్ళైన కొన్నేళ్ళకు
నా అందం పాతబడిపోయిందని
కొత్త అందంతో బంధం
పెంచుకుంటున్నప్పుడు
నా మనసులోని సున్నితమైన
నరాల అరణ్యంలో
రగిలిన కార్చిచ్చును సహించలేక
మా అమ్మతో
నా బాధను పంచుకొంటే
పురాణ పురుషులకు లేరా
శత సహస్రాధిక పత్నులు
చరిత్రలో రాజులు మాత్రం కారా రసికులు
బహు భార్యావ్రతులు
సర్దుకుపోవాలమ్మా! సర్దుకుపోవాలి!
పెళ్ళయిన దగ్గర్నుంచి
నా ఆలోచనలకు అష్టదిగ్బంధనాలు
అభిరుచులకు స్వస్తి వాక్యాలు
నా శరీరంపై నాకే హక్కు లేదు
ఇక మనసంటావా ఆ రోజే మరణించిందనుకో
అత్తింటివారి డబ్బుతోనే
తనింట్లో విలాస వస్తువులు అమర్చుకోవాలనుకొంటాడు
వాటికోసం డబ్బు తెమ్మని సాధిస్తుంటాడు
లేచిందగ్గర నుంచీ పడుకొనే వరకు
అనుక్షణం ధననామస్మరణే కదా!
అనుభూతులు అక్కర్లేదు
అనుభవాలు కావాలి
మనసులు అక్కర్లేదు
మనీ కావాలి
ప్రాణం లేని కరెన్సీనే కులదైవంలా పూజిస్తూ
మనసున్న మనుషుల్ని
మట్టిబొమ్మలకన్నా హీనంగా చూసే
ఆ కొంపలో వుండలేనమ్మా నేను
ఇక్కడికి వచ్చేస్తానే నేను
ఆడదానికి పెళ్ళైనాక
చావైనా బ్రతుకైనా
అత్తగారింట్లోనే
పుట్టింట్లో అడుగుబెడితే
విలువుండదు సంఘంలో
సర్దుకుపోవాలమ్మా! సర్దుకుపోవాలి!

** ** **

పుట్టిందగ్గర నుంచి ఈ మాటలు వినివినీ
చెవులు చిల్లులు పడినాయి
మనసు మొద్దుబారిపోయింది
నేనూ మనిషినేగా
తరతరాలుగా
యుగయుగాలుగా
నేను మాత్రమే ఎందుకు సర్దుకుపోవాలి
ప్రపంచమంతటికీ
స్వాతంత్ర్యం వచ్చినా
నేనింకా బానిసత్వం అంధకారంలో
మగ్గిపోవలసిందేనా?
నీటిలోనే జీవిస్తుంది చేప
కాసేపు నేలపైన వుండమంటే
నశిస్తుంది మరుక్షణమే
నింగిలో విహరించే పక్షిని
"కాసేపు సర్దుకో నేలపైనే ఎగురు"
అంటే ఎంత అసహజం!
అంతకన్నా హీనమైనదా స్త్రీ జన్మ
"సర్దుకుపో" ఈ నాలుగు అక్షరాలే
స్త్రీ జీవితాన్ని బలికోరే శాపాలు!
సర్దుకుపో ఈ నాలుగు అక్షరాలే
స్త్రీని అగ్నికాహుతి చేసే సాధనాలు!

— మందరపు హైమవతి

సైంటిస్టున్నాడు. ఆయన ఆక్స్‌ఫర్డ్‌లో పదిహేను సంవత్సరాల క్రితం వుండేవాడు. ఆయన అక్కడ వుండగా చేసిన వర్క్ గురించి ఇప్పటికీ గొప్పగా చెప్పకొంటారు."

"ఏం? ఇక్కడకి వచ్చాక, గొప్పగా చెప్ప కొనేందుకు ఏమీ చెయ్యలేదా?" అని ఆశ్చర్యంగా అడిగింది మణి.

"తెలీయదు. అందుకనే కాబోలు అతని ఉద్యోగం ఈ మధ్య తీసేసారుట. అల్లా తీసెయ్యడం అన్యాయం అని మా డైరెక్టరు రసాయనరావు మూచాయగా వెంగన్నారావుగారితో అన్నారుట. ఈయనకి కొంత వెర్రి వుంది కదా! వెంటనే ఆ బాధ్యత భుజాల మీద వేసుకొని సిగ్నేచర్ కాంపైన్‌కి బయల్దేరాడు పాలిటిక్స్‌లో లాగా"

"యథా రాజా తథా ప్రజ" అంది మణి.

"డాక్టర్ గాలం గారు రసాయన రావు గారెటున్నారో చూసి నడుస్తాడు. అందుకని వెంటనే సంతకం పెట్టాడు. నేను జగదీశగారి ఉద్యోగం తీసెయ్యడం న్యాయం కాదని నమ్మితే కాని పెట్టవన్నాను" అన్నాడు గోపాల్రావ్.

"అంతవరకు తలుపు దగ్గర నిలబడి జరుగుతున్న సంభాషణ అంతా విన్న సిద్దయ్య "మంచి పనిచేశావురా! అల్లుడా! జగదీసుడికి మానవమాత్రులెల్లా అన్యాయం చేస్తార్రా! పూజలు మానెయ్యగ్రలుగాని. అయినా అసలేమైందో నేను వాకబు చేస్తాలే! నువ్వు గమ్మున రేడికా సినిమా చూసొద్దాం" అన్నాడు గోపాల్రావ్‌తో. సిద్దయ్యకి మేనల్లుడే అల్లుడు.

మర్నాడాఫీసుకు పోతున్న గోపాల్రావ్‌తో, "సాయంత్రానికంతా కూపీ తీస్తాగాని నువ్వు తొందరపడి సొంతకమెట్టబోకు" అని హెచ్చరించాడు సిద్దయ్య. గోపాల్రావ్ ల్యాబ్‌కి వెళ్ళిపోయాడు. అతను వెళ్ళేముందుర సిద్దయ్యతో తనకి తెలిసింది చెప్పాడు.

ఆ ఊళ్లో రెండు ప్రఖ్యాతమైన సైన్సు లాబ్స్ వున్నాయి. ఒకటి జవహర్‌లాల్ నెహ్రూ పేరు మీద వుంది. రాజీవ్ గాంధీ కాలంలో దానికా పేరు పెట్టడం వల్ల దాన్ని స్థానికులు తాతగారి లాబ్ అని అనసాగారు. తాతగారి లాబ్‌కి రసాయన రావు డైరెక్టర్. అందులో ఒక శాఖకి డాక్టర్ గాలం రామరాజు పెద్ద. అతని వద్ద గోపాల్రావ్ పనిచేస్తు న్నాడు. గోపాల్రావ్‌కి చిన్నప్పట్నుంచీ దేశమన్నా సైన్సన్నా ప్రేమ. రాజకీయాలన్నా పబ్లిసిటీ అన్నా విసుగు.

రెండో లాబ్‌లో వర్కింగ్ కండిషన్స్ చాలా సివియర్‌గా వుంటాయనుకొంటారు. అది ప్రభు

త్వం నుంచి ధన సహాయం పొందుతుందే కాని ప్రైవేటు సంస్థ. అందులో అంతా ఒక కుటుంబం లోని వారిలా వుంటారు అని కొందరు, అంతా ఒక కుటుంబంలోని వారేనని మరి కొందరు అంటారు. అల్లా వుండని వారి ఉద్యోగాలకి ఉద్వాసన చెప్పారు. ఉద్యోగం చెయ్యడానికి వుండే పరిస్థితులు సివియర్‌గా వుండడం వల్ల అది సివియర్ ఇంస్టిట్యూట్ అన్న పేరు పడింది. ఆ పేరు అందర్నోటా పడి సివియార్ ఇంస్టిట్యూట్ అయింది. దానికి రామన్ డైరెక్టర్. అతని ఇంస్టిట్యూట్‌లో వెంగన్నారావు జగదీశలు పన్చేస్తున్నారు.

రసాయనరావు, రామన్‌లు ఇద్దరూ ఘనులే. ఇద్దరు తమ లాబ్స్‌ని గవర్న్ చేసే గవర్నింగ్ కౌన్సిల్స్‌నీ వాటి పీఠాధిపతుల్ని జేబులో వేసుకొని అప్పుడప్పుడు ఆ జేబుల్లో బఠాణీలు వేస్తూ వాళ్లని తృప్తిపరుస్తున్నారు.

అయితే రామన్‌కి, రసాయనరావుకి విపరీతమైన పోటీ. రామన్ శాస్త్రజ్ఞుల సమాఖ్య అని ఒక ఎకాడెమీ పెట్టి అందులో కొందరు ఫెలోస్ ఆఫ్ రాయల్ సొసైటీలను సభ్యులుగా చేర్చి దానికి పేరు ప్రఖ్యాతులార్జించి పెట్టి అటువంటి సంస్థలో సభ్యత్వం కోసం భారతీయ శాస్త్రజ్ఞులు పోటీ పడేలా చేశాడు. అందులో సభ్యత్వం రావడానికి శక్తి వుండాలిగాని, అది చాలదు. రామన్ పట్ల భక్తి కూడా వుండాలి. ఉన్న వాళ్లని మాత్రమే లోపలికి వదుల్తాడు. వదిలే ముందు శా.స.స అని చక్రాంకితాలు వేస్తాడు. అంటే శాస్త్రజ్ఞుల సమాఖ్య సభ్యుడు అని అర్థం. కాస్తరెన్ను తిరునాళ్లలో, శాస్త్రజ్ఞులు చొక్కాల్ని వీపు మీదకి జార్చి ఆ చక్రాంకితాల్ని ప్రదర్శిస్తూ వుంటారు.

ఇదంతా రసాయనరావు కంటకింపుగా కాక కంటగింపుగా తయారైంది. అతగాడు దాంతో మూడక్షరాల సంస్థ పెట్టాడు. దాని పేరు సంఘటిత శాస్త్రజ్ఞుల సదస్సు (సశాస) అందులో కొందరు నోబెల్ లారెట్స్‌ని బతిమాలి సభ్యులుగా చేశాడు. దీంట్లో సభ్యులవటానికి శక్తి వుండాలి గాని కొద్దిగా వుంటే చాలదు. బోలెడుండాలి. భక్తి వుండటం మంచిదే కాని, యుక్తి ప్రధానం అని ప్రచారం చేశాడు. రసాయనరావు నమ్మకాల్లో ఒకటి అమితాబ్‌ని సూపర్‌స్టార్‌గా, యండమూరిని సూపర్ రైటర్‌గా పత్రికలే తయారు చేసాయన్నది. "ప్రచారం నా ఆచారం" అంటూ వుంటాడు. దానికి చాలా ప్రచారం చేయించాడు. పత్రికల్లో రామన్ పేరు కన్నా తన పేరు ఎక్కువ సార్లు వచ్చేటట్టు చూసుకొని దానివల్ల రామన్ కంటే రసాయనరావు ఎక్కువ ఎవార్డ్లు సంపాదించాడు. ఎక్కువ ఎవార్డుల వల్ల ఎక్కువ పేరు, ఎక్కువ పేరు వల్ల ఎక్కువ ప్రచారం ఎక్కువ ప్రచారం వల్ల ఎక్కువ పేరు, ఎక్కువ పేరు వల్ల ఎక్కువ ఎవార్డులు వచ్చాయి. ఆయన వ్రాసి అచ్చేసిన పేపర్లన్నీ చదవడానికి సాధ్యం కాదు. "మీరు సదివేస్తూనే వుంటారు ఆయన అచ్చు గుద్దేస్తూనే వుంటాడు" అంటారు రావుగోపాలావ్ స్టైల్లో ఆయన శిష్యులు. ఆయన కింద మెరికల్లాంటి శిష్యులు ఓ పది మంది వున్నారు. వాళ్లు నెలకి తలా ఓ పేపరు వ్రాస్తారు. అఫ్‌కోర్స్ అందరూ ఆయన్ని బతిమాలి ఆయన పేరు పెడ్తారు. ఆయన పేరు పెడ్తే చాలు అవి ఏ జర్నల్లో కావాలంటే అందులో అవి అచ్చవుతాయి. ఇంతకు స.శా.స., సభ్యులని గుర్తుపట్టేందుకు వీలుగా రసాయనరావు వారికి కణతల మీద ముద్దర్లు కొడ్తూ వుంటాడు. వాళ్లకి చొక్కాలు వీపు మీదకి జార్చాల్సిన అవసరం లేకుండా.

ఇదంతా గోపాలావ్ సిద్దయ్యకి చెప్పి "డాక్టర్ జగదీశకి, డాక్టర్ రామన్‌కి మంచి స్నేహమే వుంది. మరి ఈ గొడవేమిటో! కాస్త విచారించు" అన్నాడు.

సిద్దయ్య మంత్రుల్తో మంతనాలు జరుపుతాడు. వారు తన ప్రాంతానికి వచ్చినప్పుడు కష్టాలు విచారించి, సుఖాలు ఏర్పాటుచేస్తాడు. అందువల్ల సరసతలో జాణలతోను, రసికతలో రాణులతోను పరిచయాలున్నాయి. అల్లుడి ఉద్యోగపు ఊళ్లో కూడా కాంతతో కాంటాక్టుంది. "ఆ ఊళ్లో మా కాంతుంది" అని సిద్దయ్యకి పరిచయం చేసింది ఓసారి హైదరాబాద్‌లోని వారకాంత.

సిద్దయ్య ముందు సివియార్ ఇంస్టిట్యూట్‌కి వెళ్లాడు. అక్కడ రామన్‌ని కలుసుకున్నాడు తనకు ఫలానా మంత్రి తెల్సునంటూ. "అవునా! చూడండి నా మీద అన్యాయ ప్రచారం చేస్తున్నాడీ జగదీశ ఉద్యోగం తీసేసానన్న కోపం కొద్దీ" అంటూ మొదలుపెట్టి "మీ అల్లుడు తాతగారి లాబ్‌లో వున్నాడా? అయితే సంతకం పెట్టద్దనండి" అంటూ వేడుకొన్నాడు. సిద్దయ్య బయటికి వస్తుంటే జగదీశ కనిపించి,

"మీ అల్లుడు తాతగారి లాబ్‌లో పనిచేస్తుంటే నా పక్షమే వుండాలి. కదా! మరి మీరు శత్రుపక్షంలో ఎల్లా చేరారు?" అని కేకలు వేశాడు.

సిద్దయ్య తనకున్న పలుకుబడి వివరించాడు. జగదీశ లెంపలు వేసుకొని, "అల్లా అయితే రామన్ గాడికి మీరు గడ్డి పెట్టడానికి వెళ్లి వుంటారు. అవునా! అయినా ఈ రోజుల్లో కూడా గడ్డి పెడ్తే ఎల్లాగండీ! బోలెడు ఖరీదు కదా! పెంట పెట్టండి చాలు" అని తన కథంతా చెప్పి,


"కావాలంటే కాంతనడగండి" అన్నాడు.


సిద్దయ్య ఇంటికి వచ్చి ఫోంచేసి కాంత ఇంటికి వెళ్లి ఆమె ఇచ్చిన తాంబూలం వేసుకొని నముల్తూ ఆమె చెప్పిన కథ విన్నాడు. ఆపైన ఇంటికి వచ్చి గోపాలావ్ ఇంటికి వచ్చే దాకా నిశ్చింతగా నిద్రపోయాడు.

గోపాలావ్ సాయంత్రం ఇంటికి వచ్చి వళ్లు కడుక్కొని పంచ కట్టుకొని మణి ఇచ్చిన టీ కప్పు పుచ్చుకొని ఫాన్ కింద సేద తీరుతూ వుంటే సిద్దయ్య లేచి వచ్చాడు.

"కనుక్కున్నావా మావయ్యా?" అని అడిగాడు గోపన్న.

"ఆ. చెప్తాలే కాస్త నన్ను పూర్తిగా తెలి వడ్నీ. అమ్మాయి మణెమ్మా కాస్త కాఫీ పట్రా" అని ఆర్డరు వేసి పొగాకు కాడ తీసి దాన్ని ముట్టి వాసన





# తరతరాల శత్రువు

సరదాగా చిన్నక్కలాగా పెద్దక్కలాగా
ఎవరిదో చిటికెన వేలి ఆసరాతో
నడవడం మొదలెట్టినపుడు తెలీదు-
అసంకల్పిత ప్రతీకారంలా
నా పొత్తికడుపు రోజురోజుకీ
పెరిగి పెరిగి
లోపలంతా కలియదిరిగి
అల్లరి చేసిన నువ్వు
ఇవాళ నాకారో ప్రాణం అవుతావని
నా ఆకలిని మర్చిపోయి?
నా దృష్టిని కేంద్రీకృతం చేసే,
నీ అశుద్ధాన్నీ ఉచ్ఛిష్టాన్నీ ఎత్తిపోసి
అభం శుభం తెలియని నిన్ను
అస్తార పదంగా కాపాడుకుంటూ,
నిన్ను ... నిన్నే
ఏకాడికీ నిన్నే-
నీ ఎదుగుదలను జాగ్రత్తగా పరికిస్తూ
ఇంతవాణ్ణి చేస్తున్నపుడూ తెలీదు-
నువ్వు నాలోంచి వచ్చిన
శత్రువర్గపు మొలకవని
నా సర్వస్వాన్నీ దోచుకుని
నన్నో గడ్డి బొమ్మగా నిలబెట్టిన
దోపిడీదారుడికి వారసుడవని
'తెలియని తనం' కాదు
అజ్ఞానమూ కాదు
ఇంత నేపథ్యాన్నీ మర్చిపోయి
వికసించిన నీ బాల్యాన్ని
ఓ వాడని పువ్వులా నా కళ్ళలో
నిలుపుకుని
నా రక్తాన్ని ఒంటినిండా నింపుకుని
నా ఊపిరినే ఊపిరిగా ప్రబలిన
నీ చిన్నాటి రూపాన్ని
నీ చిన్నాటి మనసునూ నమ్మి,
నేనిప్పటికీ ఎప్పుడో నా పేగులు తెంచుకున్నప్పటి బాధని
తియ్యగా వుందనుకుంటున్నాను
నాస్తిత్వం పీలుస్తూ నువ్వు రక్కిన
గాయాల మచ్చల్ని
ఆనందంగా తడుముకుంటున్నాను
అవును!
నాకొక్కటి తెలీదు-
వర్గశత్రుత్వం వచ్చిపోదని!

— వాణీరంగారావు

చూసి, చివరి ముక్క కొరికి ఏష్ట్రేలోకి వూసి దాన్ని అంటించాడు. ఇంతలో మణి కాఫీ తెచ్చి తండ్రికిచ్చింది.

"చెప్పు మావయ్యా! వెధవ సస్పెన్స్‌తో చంపక!" అన్నాడు గోపన్న.

"నీకంతా తొందరేరా చెప్తాను" అని తన కూతురు మణిని ఆపేక్షగా చూసి గోపన్నకి కథ చెప్పడం మొదలుపెట్టాడు సిద్దయ్య.

"రామన్, జగదీశలిద్దరు మొన్న మొన్నటి వరకు ఒక కంచంలో తిని ఒక మంచంలో తొంగు న్నోళ్లు" అని నాటకీయత కోసం ఆగాడు సిద్దయ్య. మణి లోపలికి వెళ్లింది అర్థం చేసుకొని.

"సైన్సు విషయాలు అసందిగ్ధంగాను అలం కార రహితంగాను చెప్పు" అని కోరాడు గోపన్న.

"ఏ్రటా సైంటిఫిక్కోళ్లకి మాత్రం అలంకా రాలొద్దా!

అయినా నేన్చెప్పింది అక్షరాలా నిజమే" అన్నాడు సస్పెన్సు చెడకుండా.

"ఎల్లా?" అని కుతూహలంగా అడిగాడు గోపన్న.

"రాళ్ళిద్దరికి మందు కల్సి కొట్టే అలవాటుం .ది. అప్పుడు జీడిపప్పులు ఏర్సెనగ బద్దలు ఒక కంచంలో పోసుకొని మధ్యలో పెట్టుకొని అందు లోంచి ఇద్దరు తీసుకు తినేవోళ్లు. మందు కల్సి కొట్టినట్టే ఓ మగువని కల్సి జాయింట్‌గా వాళ్ల అడాలో వుంచుకున్నారు. ఆ పిల్ల మరెవరో కాదు తెలుగింటి ఆడపడుచు కాంత. మన ముఖ్య మంత్రిగారొచ్చిన ఓ పడుచు ఆడవారి పార్టీలో నాకు పరిచయం అయిందిలే! ఇంతకూ వీరిద్దరు కాంత మూలకంగా ఓ మంచం మీద పడుకునే అలవాటైంది. పోతే ఒకరో రోజు, మరొకరు మరో రోజు. అదన్న మాట. ఓ కంచంలో తిని ఓ మంచంలో పడుకోటం" అని వివరించాడు సిద్దయ్య. మణి బియ్యం తెచ్చుకొంది రాళ్లేర టానికి. "ఇంక రామ్మా" అని తండ్రి పిలవగా. మణి బియ్యంలో రాళ్లేరుతున్నప్పుడు తండ్రి సన్మార్గ పక్షం కాని విషయాలు వివరిస్తున్నప్పుడు వెముడు వటించి తండ్రి ఇబ్బంది తప్పిస్తుంది.

సిద్దయ్య గోపన్నకి చెప్పిన కథ యీకీగా ఇది.

ఓసారి రామన్ ఆక్స్‌ఫర్డ్ వెళ్ళినప్పుడు ఎవరో దొరలు స్పాన్ మెచ్చుకొంటుంటే, "మా వాటు ముందు మీ నీటు దిగదుడుపే!" అన్నా రుట ఎవరో. ఎవరా అని రామన్ ఆశ్చర్యంగా చూశాడట. ఆ మాటన్నది డాక్టర్ జగదీశ అని పోల్చుకొన్నాక "మనిద్దరిదీ ఒకటే టేస్టు. మని ద్దరం కలిసి పనిచెయ్యగలమని నా నమ్మకం. మీరు ఇండియా వస్తే మా ఇన్‌స్టిట్యూట్‌లో ఉద్యోగం ఇస్తాను" అని రామన్ చెప్పి అక్కడికక్కడ జగదీశకి చక్రాంకితాలు వేశాడు.

తరువాత సంవత్సరానికి జగదీశ ఇండియా వచ్చి సివియార్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరాడు. ఆపైన అతను ఏ'నాడు' వెళ్తే ఆనాటి కల్లూ, సారా తీసుకు వచ్చి రామన్ కిస్తూ రామన్తో కలిసి తీసుకుంటూ వచ్చాడు. ఆ విధంగా అయిదు సంవత్సరాలు గడిచిపోయాయి. రామన్ తన ఇన్‌స్టిట్యూట్ కౌన్సిల్ చేత జగదీశ ఉద్యోగం కాంట్రాక్టు మరో అయిదు సంవత్సరాలకి రిన్యూ చేయించాడు. జగదీశ ఏం చేశాడు? ఏం చేస్తాడు? అన్న ప్రశ్నలు ఎవరూ లేవనెత్తలేదు, ఆ సమ యంలో అలవాటు లేని కారణంగా.

ఈ అయిదు సంవత్సరాల్లో జగదీశ సైన్సులో పని చెయ్యకపోలేదు. చేశాడు. కాని అంతకంటే రామన్‌ని సంతోషపరచడం ఎల్లా? అన్న విష యంలో ఎక్కువ కృషి చేశాడు. రామన్‌కి తను తన ఇన్‌స్టిట్యూట్‌లో అందరి కంటే ఘనుడన్న అభిప్రాయం వుంది. అందుకని అతని కంటే ఎవరూ ఎక్కువ పేపర్లు అచ్చువేయలేరని నమ్మే వాడు. అల్లా వేయకుండా, అందులో నాలుగు కాలాలపాటు పని చేయదల్చుకొన్నవారు జాగ్రత్త పడ్డారు.

ఆఖరికి నాటు తాగేటప్పుడు కూడా రామన్ కంటే తనకి భరాయించుకొనే శక్తి తక్కువ అని రామన్ అనుకొనేలాగా జగదీశ జాగ్రత్తపడాలని గుర్తించాడు. రామన్ ఆరు గ్లాసులు తాగితే జగదీశ నాలుగు గ్లాసులకే కైపెక్కినట్టు నటించి మానేసే వాడు. "ఓష్ ఇంతేనా నీ లిమిట్ నీ కెపాసిటీ" అని రామన్‌ని నవ్వనిచ్చేవాడు. రామన్‌కి స్కూటర్ నడపడం రాదు. అంతకంటే భయం అనడం ఎక్కువ సత్యం. అందుకని స్కూటరు అమ్మేశాడు జగదీశ.

రామన్, రసాయనరావుల కోల్డువార్‌లో జగ దీశ రామన్‌కి సైన్యాధిపతిగా పనిచేశాడు. జగదీశ యొక్క రెండో కాంట్రాక్టు పీరియడ్‌లో కాంతతో పరిచయం అయింది ఇద్దరికి. అక్కడ కూడా రామన్ ఆధిక్యత నిలబెట్టాడు జగదీశ. మందుకొట్టడం అయిపోయాక రామన్‌ని అక్కడ విడిచిపెట్టి వెళ్ళిపోయేవాడు జగదీశ. రామన్ నెలకి పది రోజులు టూర్లో ఎలాగో వుండడు కనక ఆ రోజుల్లో తను సర్దుకొనేవాడు. ఇలా మరో అయిదు సంవత్సరాలు గడిచి రెండోసారి కాంట్రాక్టు రిన్యూ అయింది. రామన్‌కి తనకి వున్న వాటే తనకి తన కింద వారికి వుండేలా జగదీశ జాగ్రత్తపడ్డాడు.

ఇల్లా వుండగా, ఒకసారి తాగుతున్నప్పుడు

> ఉపన్యాసమంటే తన అవగాహన గురించో లేక తను తవ్వి సంపాదించిన భోగట్టా గురించో వేదిక మీదా ముందు వరుసలోని పెద్దలకు చాటుకోవడంలా కొందరు వక్తలు తీసుకుంటారు. ఒక విషయం మీద శ్రోతలందరితోనూ సంభాషించడంగా మరికొందరు తీసుకుంటారు. ఈ రెండో తరహావారికి ఉపన్యాసం ఉద్దేశం తెలియడమే కాదు. దాన్ని సాగించే పద్ధతి కూడా తెలిసుంటుంది.
>
> —కాళీపట్నం రామారావు
> 'కథా కథనం'

సైన్సు డిస్కస్ చెయ్యడం మొదలుపెట్టారు. ఆ చర్చలో పూర్తిగా లీనమై జగదీశ కొంటు మర్చిపోయి రామన్‌ని దాటిపోయాడు. రామన్ క్షమించాడు. కాని ఆపైన రామన్ ఎవరో తనెవరో తారతమ్యాలు,మర్చిపోయాడు. ఆపైన ఏముంది "యూనో హౌమచ్ ఐ నో సోమచ్" లోకి వెళ్ళిపోయాడు జగదీశ.

రామన్ అప్పటికీ "నీ హద్దులు దాటుతున్నావ్" అని హెచ్చరించి చూశాడు. జగదీశ వినిపించుకోలేదు. రామన్ కోపంతో లేచి నిలబడ్డాడు. కొంత జగదీశ తప్పు కాయమంది. "వాడ్ని బతిమాలాల్సిన అవసరం నాకేం వుంది. నేను నా స్వంత శక్తి వల్ల ఇక్కడున్నాను. నేను లేనిదే సివియార్ ఇన్‌స్టిట్యూట్ లేదు" అని జగదీశ వాగాడు మందు ప్రభావం వల్ల, అది ఇచ్చిన ధైర్యంతో.

లేచి నిలబడిన రామన్ విసవిసా బయటకి వెళ్ళిపోయాడు. ఆ మర్నాడు నిషా తగ్గాక జరిగిన పొరపాటు తెలుసుకొని క్షమాపణ చెప్పుకున్నాడు జగదీశ. "నిన్న కొంతింట్లో ఆమె ముందర అన్నావు! రేపు కాన్ఫరెన్సు అందరి ముందూ అంటావు. నిన్ను క్షమించను" అన్నాడు రామన్.

ఈ గొడవ రసాయనరావు చెవుల్లో పడింది. అతనర్జెంటుగా జగదీశని రమ్మని చెప్పి, "నీది నాది ఒక ఊరే! తెల్సా! అయినా నువ్వు అన్న దాంట్లో అబద్దం ఏముంది? అంతా నిజమే కదా!" అంటూ అతనెటో చూస్తున్నప్పుడు అతని కణత మీద స.శా.స. సభ్యుడని ముద్ర కొట్టేశాడు. రామన్ మండిపడ్డాడు.

చిలికి చిలికి గాలివాన పెద్దదయింది. జగదీశ ఉద్యోగంలో జేరిన పదిహేను సంవత్సరాలకతని ఉద్యోగం ఊడింది. జగదీశ వటవృక్షం లాగా ఎదిగాడని, అతను జూనియర్స్‌ని తన కింద ఎవర్నీ పెరగనీయడం లేదని కారణం చెప్పారు అతన్ని ఉద్యోగం నుంచి తొలగించినవారు.

రసాయనరావు అందరితోను, "అమెరికాలో ఉద్యోగం తీసెయ్యదలుచుకొంటే మొదటి కాంట్రాక్టు పూర్తవగానే తీసేస్తారు. అంతేకాని, మూడు కాంట్రాక్టుల కాలం తరువాత తియ్యరు. అంత సీనియర్ ఉద్యోగం తియ్యడం అన్యాయం!" అంటూ వచ్చాడు, అందరికీ వినపడే లాగా.

అవసరానికి అమెరికాలో ఇల్లాగా అల్లాగా అంటూ వుండడం, ఇబ్బందికి "మనది భారత దేశం. మనం అమెరికాలో లేము" అంటూ దాటవెయ్యడం, రసాయనరావుకి రామన్‌లకి అలవాటే. కనుక రామన్ "ఇది అమెరికా కాదు. ఇండియా. అమెరికాలో లాగా ఇక్కడ అయిదేళ్ళు పనిచేస్తే చాలదు. జీవితాంతం పనిచెయ్యాలి. తాతగారి లాబ్‌లో పనిచేసేవాళ్ళు అయిదేళ్ళు చేస్తే చాలేమో కాని మా ఇన్‌స్టిట్యూట్‌లో అల్లా కాదు. మాది ప్రభుత్వ సంస్థ కాదు మరి" అని చురకలేశాడు.

రసాయనరావు ఈ విషయంలో సివియార్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రజ్ఞులతో మంతనాలు సాగించాడు. "మీరంతా రామన్‌ని ఎదిరించండి. ఆ సంస్థ అతని బాబుగారి సొమ్మా! ఎందుకు భయపడ్తారు! మీకు మా లాబ్‌లో సైంటిస్టులు వత్తాసు వస్తారు" అని కబురుపెట్టాడు. రసాయనరావుకి వేరే సంస్థలలో యూనియన్లని సమర్థించే అలవాటుంది.

సి.వి.యార్ ఇన్‌స్టిట్యూట్‌లో వెంగన్నారావు అనే తెలుగాయన వున్నాడు. ఆయన ఉద్రేకపడిపోయాడు. సంతకాలు పెట్టించే ఉద్యమాన్ని తన భుజాలమీద కెత్తుకున్నాడు.

"అందుకురా గోపన్నా! ఆ తెలుగాయన నీ దగ్గరకి వచ్చింది. ఆయనవస్తే తెలుగోళ్ళంతా సొంతకాలెడ్తారని మీ పెద్దాయన ఆశపడి పంపాడ్రా" అన్నాడు సిద్ధయ్య.

"సివియార్ ఇన్‌స్టిట్యూట్ తన బాబు సొమ్మని రామన్ అనుకోడం తప్పే. కాని తాతగారి లాబ్ తన తాతగారి ముల్లె అని మా రసాయనరావు కూడా అనుకొంటాడు కదా! వీళ్ళందరూ సైన్సు జమీన్‌కి గుత్తందార్లే. రామన్, రసాయనరావు లిద్దరూ వటవృక్షాలే. వీళ్ళు మాత్రం తమ కింద వారి నెదగనిస్తున్నారా? కాని రామన్ నుంచి జగదీశ పొందిన లాభాల్లో సైంటిస్టు కమ్యూనిటికి పాలు లేదు కదా! మరి అతని దెబ్బలాటలో మాత్రం మనకి వాటా ఎందుకు?" అంటూ గోపన్న సంతకం పెట్టలేదు. వెంగన్నారావు చిన్నబుచ్చుకున్నాడు.

"రసాయనరావు వెంగన్నారావుకి స.శా.స. సభ్యత్వం ఆశపెట్టాడు. లేకపోతే అంత దురద ఇతనికెందుకు?" అంటూ రామన్ ప్రచారం చేశాడు.

అయితే ప్రచారం విషయంలో రసాయనరావు అఖండుడు. తను రామన్‌ని డైరెక్టుగా ఎటాక్ చెయ్యకుండా, జగదీశని సపోర్ట్ చెయ్యకుండా తను జగదీశ వెనకాతల వున్నాడని అతని పక్షం వహించినవారే తన ఇష్టులు అని ప్రచారం కానిచ్చాడు. తనని వ్యతిరేకించినవారు తన కయిష్టులని కూడా ప్రచారం కానిచ్చాడు.

రసాయనరావు ఆశీర్వాదం ఎవరికుందో ఆగ్రహానికి ఎవరు గురౌతారో తెలియగానే చాలామంది సైన్సులో దిట్టలు సంతకాలు పెట్టారు. సైన్సులో శక్తి వేరు వ్యక్తిత్వం వేరు.

వార్తా పత్రికలు జగదీశకి జరుగుతున్న అన్యాయం గురించి వ్యాసాలు వ్రాశాయి. జగదీశ ఉద్యోగం రిన్యూ చెయ్యక రామన్‌కి తప్పలేదు. ఇతరేతర శక్తుల ప్రభావం గుర్తించని వెంగన్నారావు ఇదంతా తన ప్రయోజకత్వం అనుకొన్నాడు.

వెంగన్నారావుకి రామన్ శా.స. సభ్యత్వం తీసేశాడు. వెంగన్నారావు ఉక్రోషంతో ఉద్యోగానికి రాజీనామా ఇచ్చాడు. అతనికి స.శా.స. సభ్యత్వం ఇవ్వలేదు సరికదా "అతనంతట అతను ఉద్యోగం రాజీనామా చేస్తే నేనేం చెయ్యను" అన్నాడు రసాయనరావు డాక్టర్ గాలంతో. గాలం "మరే" అన్నాడు ఆయన్తో ఏకీభవించి.

సైంటిస్టు కమ్యూనిటీ అంతా "వెంగన్నారావు రాజీనామా స్వీకరించరాదు" అని ముక్తకంఠంతో ఘోషిస్తారని ఊహించిన వెంగన్నారావు ఊహ తప్పింది. జగదీశ కూడా పెదవి విప్పలేదు. నడిపించే వారి మంచికే ప్రమాదం రాలేదు. నడిచెడువాడు చెడ్డాడు.

"వెంగన్నారావు ఇంటి పేరు వెర్రిట కదా!" అన్నాడు సిద్ధయ్య.

"ఇనీషియల్ వి అంతేకాని వి అంటే వెర్రి అనుకోను" అన్నాడు గోపన్న.

ప్రెస్సులో "గొడవలు జరగడానికి ముగియడానికి కూడా సైన్సులో రాజకీయాలే కారణం అని డాక్టర్ వెంగన్నారావుగారు అన్నారు" అంటూ ఓ వార్త అయిదో పేజీలో మరణవార్తల కాలం పక్కన చిన్నగా అచ్చయింది.